క్లుప్తంగా

నాణ్యతా ప్రమాణాలతో పనులు : జెడ్పీ చైర్మన్



సీసీరోడ్ల పనులను పరిశీలిస్తున్న జెడ్పీచైర్మన్

వి.కోట: కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని నెర్నిపల్లె పంచాయతీ దయ్యాలపల్లెలో జెడ్పీ నిధులతో మంజూరైన సీసీరోడ్ల పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ మూర్తి, నాయకులు ప్రకాష్, రజనీకాంత్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంత పనులు పరిశీలన

సోమల: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వెనుక వర్షపు నీరు భూమిలోని ఇంకేందుకు చేపట్టిన ఇంకుడు గుంత పనులను డ్వామా క్యాలిటీ కంట్రోల్ అధికారి ఆనందరెడ్డి సోమవారం పరిశీలించారు.అనంతరం ఉపాధి హామీ పథకంలో నాణ్యతా ప్రమాణాలతో పనులు ఎలా చేయాలనే విషయంపై సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీఓ దినకర్ బాబు, జేఈ రెడ్డప్ప పాల్గొన్నారు.

మదర్ థెరిసా పాఠశాలకు జాతీయ అవార్డు



అవార్డు చూపుతున్న కరస్పాండెంట్

పెద్దపంజాణి: మండలంలో లింగాపురం సమీపంలోని మదర్ థెరిసా సీబీఎస్ఇ పాఠశాలకు ఉత్తమ మౌలిక సదుపాయాల కల్పన విభాగంలో జాతీయ అవార్డు వచ్చిందని పాఠశాల కరస్పాండెంట్ ఎం.రవీంద్ర బాబు తెలిపారు. న్యూఢిల్లీలోని గ్లోబల్ ట్రియమ్ ఫౌండేషన్ నిర్వహించిన గ్లోబల్ ఎడ్యుకేషన్ కాన్క్లావ్-2023లో అవార్డుకు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యాసౌకర్యాలు కల్పించి, ఉత్తమ భవిష్యత్తు అందించడమే తమ పాఠశాల ధ్యేయమన్నారు. అవార్డు తమ స్కూలుకు మరింత బాధ్యత పెంచిందన్నారు.

న్యాయవాదుల ఆందోళన

పలమనేరు: టైటిల్ రిజిస్ట్రేషన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు స్థానిక కోర్టు వద్ద ఆందోళన చేశారు. బార్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీపతి, భాస్కర్ తదితరులు మాట్లాడారు. ఈ నూతన చట్టం కారణంగా స్థానికంగా ఉన్న బాధితులు స్థిరాస్థుల వ్యాజ్యాల్లో స్థానిక సివిల్ కోర్టులను కాకుండా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. దానిపై అప్పీళ్ల కోసం హైకోర్టుకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. దీంతో బాధితులకు వ్యయప్రయాసలు తప్పవని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీవీ ప్రకాష్, కుప్పరాజు, భర్కత్, లోకేష్, షర్మిల, రాజారెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయోత్పత్తుల స్టాల్ ప్రారంభం



రైతుల నుంచి ఆకుకూరలు కొనుగోలు చేస్తున్న ప్రజా ప్రతినిధులు

రొంపిచెర్ల: ప్రకృతి వ్యవసాయ విధానాలతో సాగు చేసిన పంటలను ప్రజలు ఆదరించి ఆరోగ్యవంతులుగా ఉండాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం రొంపిచెర్ల మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రకృతి వ్యవసాయ కూరగాయల అమ్మకాలను ప్రారంభించి ఆయన మాట్లాడారు. కాంతపురం బెస్తపల్లెకు చెందిన రైతులు గంగయ్య, చంద్రయ్య, యమున, నరసమ్మ కేశవుల నాయుడు సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను విక్రయించారు. టమాటలు కిలో రూ.30, బెండకాయలు, బీరకాయలు, కాకర కాయలు కిలో రూ.40, పచ్చి మిరపకాయలు రూ.50, చుక్క ఆకు, గోగాకు, పొనగంటి ఆకు కట్ట రూ.10 వంతున విక్రయిస్తామని తెలిపారు. ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయోత్పత్తుల స్టాల్ పెడతామని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, ఎంపీడీఓ రాజేంద్ర, సర్పంచ్ నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కోటా వెంకటరమణ, సూర్యనారాయణ రెడ్డి, కరీముల్లా, అమరనాథరెడ్డి, రామనారాయణ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది రమేష్, కోమల, రెడ్డెమ్మ, సుధారాణి, అనంతలక్ష్మి, ఓబులేసు, రూపకళ, విమల, నాగేశ్వర తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ సభ

పలమనేరు: మండలంలో 2022 ఏప్రిల్ నుంచి 31 మార్చి వరకు చేసిన ఉపాధి హామీ పనులకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ బహిరంగసభ నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ విద్యాసాగర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.

పేదలకు అండగా వైఎస్సార్ సీపీ



గుడుపల్లె : గ్రంథాలయ వారోత్సవాలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ భరత్



శాంతిపురం : సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్

- ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్

గుడుపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో పేదల అండగా నిలిచారని జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ అన్నారు. సోమవారం మండలంలోని కొడతనపల్లెలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలో ఆర్డీ జెండాను ఆవిష్కరించారు. గ్రామాలలో ప్రతి పేద వాడికి అండగా ఉండి అర్హులందరికీ పథకాల ఫలాలను సీఎం అందజేశారన్నారు. నేరుగా పేదల ఖాతాలలో నగదు జమ చేశారన్నారు. ఎప్పుడో అత్తారింటికి అల్లుడు వచ్చినట్లు వచ్చి కూలీ పనుల కోసం బెంగళూరుకు వెళ్లండి.. మీకోసం పుష్ పుల్ వేశానని కల్లబొల్లి మాటలు చెప్పేవారిని నమ్మరాదన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నప్పటికీ కనీసం ఒక పరిశ్రమ కూడా నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన పాపానపోలేదని విమర్శించారు. మరోవైపు నిరుద్యోగులను ఇతర రాష్ట్రాలకు కూలీ పనుల కోసం పంపి, ఓట్ల కోసం మాత్రం గ్రామాలకు వచ్చి ఓటు వేయండి అని అడిగిన నాయకునికి ఈసారి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

గ్రంథాలయం ప్రారంభం

గుడుపల్లెలో నూతన భవనంలో గ్రంథాలయాన్ని ఎమ్మెల్సీ భరత్ సోమవారం ప్రారంభించారు. గ్రంథాలయాన్ని పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



రామకుప్పం : పల్లెనిద్ర చేస్తున్న ఎమ్మెల్సీ భరత్

చేసిన మేలును బేరీజు వేసుకోండి

శాంతిపురం: గత ప్రభుత్వాల హయాంలో, ఇప్పుడు తమ తమ కుటుంబాలకు జరిగిన మేలును బేరీజు వేసుకుని మంచి చేసిన వారిని ఆదరించాలని ఎమ్మెల్సీ భరత్ విజ్ఞప్తి చేశారు. జగన్ మళ్లీ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా కర్లగట్టలో సోమవారం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి స్థానికులతో మాట్లాడారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, ఎంపీటీసీ వెంకటాచలం, నాయకులు సంపంగి, కృష్ణప్ప, వెంకటప్ప, మురుగేష్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌ను మరోసారి ఆదరించండి

రామకుప్పం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రాష్ట్రానికి మరోసారి సీఎంగా ప్రజలు ఆదరించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ విజ్ఞప్తి చేశారు. మండలంలోని సింగసముద్రం పంచాయతీలో సోమవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేశారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, పార్టీ కో-కన్వీనర్ చంద్రారెడ్డి, నేతలు జయప్ప,అశ్విని, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

శాంతిపురం: తీవ్ర అనారోగ్యం బారిన పడి చికిత్స పొందిన నడింపల్లె వాసికి ఎమ్మెల్సీ భరత్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ2.40 లక్షలు మంజూరైంది. వివరాలు..నడింపల్లెకు చెందిన టైలర్ కృష్ణప్ప(50) కిడ్నీ, లివర్ సమస్యలతో కోలారులో ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అతడి వైద్యం కోసం కుటుంబ సభ్యులు అప్పులు చేశారు. ఇది తెలుసుకున్న ఎమ్మెల్సీ భరత్ వారితో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. రూ 2.40 లక్షలు మంజూరవడంతో సోమవారం చెక్కును సోమవారం కర్లగట్టలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుడి భార్య లక్ష్మమ్మకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కోదండరెడ్డి, పట్టాభి, చలపతి, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

శాంతిపురం: మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ భరత్ సోమవారం రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. వివరాలు..మొరసనపల్లెకు చెందిన కన్నూరప్ప భార్య వెంకటమ్మ(70), అలాగే కర్లగట్ట పంచాయతీలోని ప్రీతీచామనూరులో పార్టీ కార్యకర్త మునెమ్మ మృతి చెందింది. అంత్యక్రియల నిమిత్తం ఆ కుటుంబాలకు ఎమ్మెల్సీ ఆర్థిక సాయం చేశారు. సర్పంచ్ జగదీష్, ఎంపీటీసీ ఆర్ముగం, నాయకులు చలం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే వార్డుబాట

కుప్పం: మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే వార్డు బాట నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. సోమవారం 22వ వార్డులో ఆయన వార్డుబాట నిర్వహించారు. పైబాట, ఆజాద్‌బు రోడ్డు, గుడుపల్లె రోడ్డు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా, లేదా? అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైనప్పటికీ సాంకేతిక కారణాలతో పథకాలకు నోచుకోని వారికి అవి అందేలా చూడాలని అధికారులకు సూచించారు.

చైర్మన్ దృష్టికి సమస్యలు

ప్రధానంగా పైబాట వాసులు డ్రైనేజీ కాలువలు, శానిటేషన్ పనులు సక్రమంగా జరగడం లేదని ఆయన దృష్టి తీసుకొచ్చారు. మురుగునీటి కాలువలు అవసరం ఉన్నచోట పనులు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. తన దృష్టికి ప్రజలు నివేదించిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో 22వ వార్డు ఇన్‌చార్జి, కో-ఆప్షన్ సభ్యులు ఆరుల్, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



22వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్

సమస్యలపై నిర్లక్ష్యం వద్దు



అర్జీదారులతో మాట్లాడుతున్న చాముండేశ్వరి

పలమనేరు: ప్రజల నుంచి అర్జీల రూపంలో అందిన వివిధ సమస్యలను సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కరించాలని పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో స్పందన నిర్వహించారు. ప్రజల నుంచి వినతులను ఆమె స్వీకరించి సంబంధిత శాఖలకు బదలాయించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో సమావేశమయ్యారు. .పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా, మున్సిపల్ వైస్ చైర్మన్ రాగిపాళెం రవి పాల్గొన్నారు.

వ్యాపారులకు గొడుగులు

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం కల్లూరులోని తోపుడు బండ్ల వ్యాపారులకు ఉచితంగా గొడుగులను అందజేశారు. లయన్స్ క్లబ్ జిల్లా క్రీడావిభాగం అధ్యక్షుడు మహమ్మదాలి, సభ్యులు ఆర్‌ఎస్ రాజన్, వెంకటసిద్దులు, రాజేంద్ర, ప్రకాష్ పాల్గొన్నారు.

పట్టణంలో వన్‌సైడ్ పార్కింగ్

పలమనేరు: పట్టణంలోని పలు వీధుల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా ప్రజలు తమ వాహనాలను వన్‌సైడ్ పార్కింగ్ చేయాలని సీఐ చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే పట్టణంలోని పలు వీధుల్లో వన్‌సైడ్ పార్కింగ్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నామని, ఇందులో భాగంగా బసవన్నకట్ట వీధిలోనూ ఈ విధానాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. దీనిని వాహనచోదకులు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేద్దాం

- వై ఏపీ నీడ్స్ జగన్‌పై నాయకుల ప్రచారం





పుంగనూరు: మోదుగులపల్లెలో.. సదుం: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

పుంగనూరు: రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మోదుగులపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బోయకొండ చైర్మన్ నాగరాజారెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్‌తో కలసి నిర్వహించారు. గ్రామ సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ డిజిటల్ బోర్డును ప్రారంభించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి ఎంపీపీ మాట్లాడారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు చాటిచెప్పి వైఎస్సార్ సీపీకి ఓట్లు వేయించే దిశగా పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు.ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ నారాయణ, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, పార్టీ నాయకులు బాబు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికీ లబ్ధి

సోమల: అర్హత ఉన్న ప్రతి కుటుంబమూ ముఖ్యమంత్రి జగనన్న పాలనలో లబ్ధి పొందిందని ఎంపీపీ ఈశ్వరయ్య అన్నారు. సోమవారం పాదలగుంటపల్లె సచివాలయ పరిధిలో పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీతోపాటు ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడారు. పథకాలన్నీ తిరిగి కొనసాగాలంటే రాబోవు ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ, సచివాలయ పరిధిలోని ప్రజలు వివిధ పథకాల ద్వారా ఇప్పటి వరకు రూ.67.48 కోట్ల లబ్ధి పొందారన్నారు. అనంతరం డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో పర్యటించి బుక్‌లెట్లతో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రభాకర, సర్పంచ్ వెంకటరమణ, ఉప సర్పంచ్ అశ్విని, నేతలు సాంబయ్య, గుంజి రమణ, సుజాత, సిద్ధయ్య, రంగనాయకులు, ప్రసాద్, సోషల్ మీడియా నియోజకవర్గ కో-కన్వీనర్ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైఎస్సార్ సీపీని మళ్లీ రానున్న ఎన్నికల్లో ఆదరించాలని ఎంపీపీ ఎల్లప్ప కోరారు. మండంలోని తిమ్మానాయనపల్లెలో సోమవారం నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల బోర్డు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఎంపీడీఓ వరప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, సర్పంచ్ లోకనాథంరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, వాసు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

పులిచెర్ల(కల్లూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రపాపిరెడ్డిపల్లె సచివాలయ పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డితో కలిసి ఎంపీపీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్లతో వివరించారు. పథకాలు కొనసాగించాలంటే మరోసారి తమ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, వైస్ ఎంపీపీ రాశి ప్రసాద్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, బాలక్రిష్ణరాజు, గోవిందరెడ్డి, దామోదర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీధర్, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.



రొంపిచెర్ల: మోటుమల్లెలలో..

మోటుమల్లెలలో..

రొంపిచెర్ల: సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం మోటుమల్లెలలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేశారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, సింగిల్‌విండో అధ్యక్షుడు హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, సర్పంచ్ జీవలత, నాయకులు కోటా వెంకటరమణ, ప్రసాద్‌నాయుడు, సురేంద్రనాయుడు, కరీముల్లా, శ్రీనాథ నాయుడు, రాజారెడ్డి, సుబ్బన్న పాల్గొన్నారు.

పెద్దపంజాణి: ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందని ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప అన్నారు. సోమవారం చామనేరు సచివాలయ పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..? కార్యక్రమాన్ని మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగా రెడ్డితో కలిసి ఎంపీపీ నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు.వైస్ ఎంపీపీ జీడీ బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.







సోమల: పాదలగుంటపల్లెలో, పులిచెర్ల: ఎర్రపాపిరెడ్డిగారిపల్లెలో.., పెద్దపంజాణి: మాట్లాడుతున్న పార్టీ కన్వీనర్ బాగా రెడ్డి

పార్టీ గెలుపే అజెండా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

- ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధిక మెజారిటీతో గెలిపించుకోవడమే అజెండాగా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గోనుమాకులపల్లె, పాముగానిపల్లె, వి.కోట పంచాయతీ కార్యాలయాల్లో మండల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు.ఈ నెల 25న పలమనేరులో వైఎస్సార్ సీపీ బస్సుయాత్ర నిర్వహించనున్నారని, ఈ యాత్రకు జిల్లాలోని పార్టీ ముఖ్య నేతలంతా పాల్గొంటారన్నారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్ రెడ్డి, తమీమ్‌ఖాన్, మండల కన్వీనర్ బాలగురునాథ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, ధవనం భక్త, శ్రీరాములురెడ్డి, సయ్యద్ షామీర్ కిషోర్, సర్పంచులు దామోదరం, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఉదయ్‌కుమార్ వివిధ పంచాయతీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరడుగుల స్థలమూ కరువే!

- మృతదేహంతో విశ్వబ్రాహ్మణుల ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం వద్ద రహదారిపై మృతదేహంతో ధర్నా చేస్తున్న విశ్వబ్రాహ్మణులు

బైరెడ్డిపల్లె: బతికినంత కాలం ఎలా బతికినా మరణించిన తర్వాత కావాల్సింది ఆరడుగుల నేల మాత్రమే... ఆ నేల కూడా లేనప్పుడు ఏమి చేయాలంటూ మండలంలోని కమ్మనపల్లెకు చెందిన విశ్వబ్రాహ్మణులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రహదారిపై మృతదేహంతో ఆందోళన చేశారు. వివరాలు.. గ్రామానికి చెందిన చంగల్రాయ ఆచారి (72) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గ్రామ సమీపంలోని శ్మశాన వాటికలో ఖననం చేయడానికి గుంతను తవ్వారు. అయితే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రెవెన్యూ అధికారులు తమకు పట్టా మంజూరు చేశారని, అక్కడ అంత్యక్రియలు చేయడానికి వీల్లేదంటూ ఆ గుంతను పూడ్చి వేశాడు. దీంతో ఆగ్రహించిన విశ్వబ్రాహ్మణులు చంగల్రాయ ఆచారి మృతదేహాన్ని తహసీల్దార్ కార్యాలయం వద్దకు తీసుకువచ్చి, రహదారిపై బైటాయించి ఆందోళన చేశారు. గతంలో విశ్వబ్రాహ్మణుల కోసం గ్రామ సమీపంలో 28 సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని, అందులోనే అంత్యక్రియలు నిర్వహించే వాళ్లమని స్పష్టం చేశారు. ప్రస్తుతం శ్మశానవాటికకు పట్టా ఏ ప్రాతిపదికన ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కుమారస్వామి, వీఆర్‌ఓ సుధ, పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకు తెరపడింది.

మెరుగైన వైద్యసేవలు ముఖ్యం

సదుం: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచించారు. ఆసుపత్రిలో సోమవారం అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. స్థానికంగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోట్లాది రూపాయలతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని చెప్పారు. కాన్పులకు గర్భిణులు ఆసుపత్రికి వచ్చేలా ఆశా కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుతాయని తెలియజేయాలన్నారు. ఎంపీపీ ఎల్లప్ప, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు కృష్ణారెడ్డి, సీహెచ్‌సీ, పీహెచ్‌సీ మెడికలాఫీసర్లు డాక్టర్ పుష్పలత, గిరీష పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కందూరు విద్యార్థులు

సోమల: రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు కందూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం వెంకటరమణా రెడ్డి తెలిపారు. సోమవారం గంగవరం ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి బాలబాలికల టెన్నికాయిట్ పోటీలలో తమ పాఠశాల 10వ తరగతి విద్యార్థి చందు, 8వ తరగతి విద్యార్థినులు మంజు, పల్లవి ప్రతిభతో జిల్లా జట్టుకు ఎంపికయ్యారని పీడీ చిన్నప్ప తెలిపారు. వీరు డిసెంబర్ 28, 29, 30న శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

కబడ్డీ పోటీల క్రీడా ప్రాంగణం పరిశీలన

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 24వ తేదీ నుంచి మూడురోజుల పాటు అండర్-17 విభాగంలో రాష్ట్ర స్థాయి బాలబాలికల కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కబడ్డీ క్రీడల నిర్వహణ ప్రాంతాన్ని సోమవారం తహసీల్దార్ మాధవరాజు పరిశీలించారు. ఈ పోటీలకు ఉమ్మడి రాష్ట్రంలోని13 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరవుతారని చెప్పారు. వసతి, ప్రాంగణం తదితర అంశాలపై ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్ర, హెచ్‌ఎం నాగరాజు రెడ్డితో చర్చించారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు





పలమనేరు: గ్రంథాలయంలో.., పుంగనూరు: బహుమతులు పంపిణీ చేస్తున్న చైర్మన్ అలీమ్‌బాషా, ఎంపీపీ

పలమనేరు: స్థానిక శాఖా గ్రంథాలయంలోగ్రంథాలయ వారోత్సవాలు సోమవారం ముగిశాయి. స్థానిక బాలికోన్నత పాఠశాల పిల్లలకు పలు పోటీలను నిర్వహించి విజేతలకు ఆ పాఠశాల హెచ్‌ఎం లత చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి హేమకుమార్, యోగా గురువు నందగోపాల్ పాల్గొన్నారు.

పలమనేరు: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పుస్తకపఠనంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తకపఠనంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి జీకే పుస్తకాలను బహుమతులుగా అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయశేఖరం, కామర్స్ అధ్యాపకులు నందీశ్వరయ్య, తెలుగు అధ్యాపకులు ఈ.వాసు, లైబ్రరీ ఇన్‌చార్జ్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం

పుంగనూరు: విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయని మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా అన్నారు. సోమవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డితో కలిసి నిర్వహించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులు పంపిణీ చేశారు. చైర్మన్ మాట్లాడారు. విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. లైబ్రేరియన్ తులసీనాయక్, విశ్రాంత ఉద్యోగులు వెంకటపతి, రెడ్డెప్పరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు జయరామిరెడ్డి, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సదుం: గ్రంథాలయాలకు వెళ్లి వివిధ రకాల పుస్తకాలను చదివితే జ్ఞానం పెంపొందుతుందని గొంగివారిపల్లె పాఠశాల హెచ్‌ఎం సరళాకుమారి అన్నారు. గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం సమావేశం నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. టీడీసీ ఇన్‌చార్జి బాలాజి పాల్గొన్నారు.



శాంతిపురంలో..



సదుంలో..

శాంతిపురం: గ్రంథాలయ వారోత్సవాల్లో వివిధ పోటీల విజేతలకు సోమవారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ సుభాషిణి, ఉపాధ్యాయులు బహుమతులను పంపిణీ చేశారు. 6,7 తరగతుల వారికి గ్రంథాలయాల ఆవశ్యకతపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 8,9,10 తరగతుల వారికి జగనన్న విద్యాదీవెన-సంక్షేమ పథకాలపై వ్యాసరచన, డిజిటల్ లైబ్రరీల ప్రాముఖ్యతపై వక్తృత్వ, రాష్ట్ర చిహ్నాంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.